**Andhra Jyothi**

# గ్రూప్-2
# సంబురం

## 593 కొత్త పోస్టులతో అనుబంధ నోటిఫికేషన్ జారీ

**ఇప్పటికే 439 పోస్టులతో నోటిఫికేషన్.. మొత్తం పోస్టులు 1,032**

**సెప్టెంబరు 23 వరకు దరఖాస్తులు.. నవంబరు 12,13 తేదీల్లో పరీక్ష!**

**ఏసీటీవో 156.. ఎక్సైజ్ ఎస్సైలు 284.. డిప్యూటీ తహసీల్దార్ 259**

**జోనల్ విధానంలోనే పోస్టులన్నీ భర్తీ.. వయో పరిమితి సడలింపు వర్తింపు**

హైదరాబాద్, సెప్టెంబరు 1(ఆంధ్రజ్యోతి): నిరుద్యోగుల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది! గ్రూప్-2 పోస్టులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం 1,032 పోస్టుల భర్తీకి రాత పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు చేస్తోంది. 439 గ్రూప్-2 పోస్టులకు టీఎస్‌పీఎస్సీ ఇంతకుముందే నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రభుత్వం కొత్తగా అనుమతిచ్చిన మరో 593 గ్రూప్-2 పోస్టుల భర్తీకి తాజాగా గురువారం అనుబంధ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. వీటిలో ఏసీటీవో (కమర్షియల్ టాక్స్) పోస్టులు 156, ఎక్సైజ్ సబ్-ఇన్‌స్పెక్టర్ పోస్టులు 284, డిప్యూటీ తహసీల్దార్ పోస్టులు 259 ఉన్నాయి. ప్రస్తుత నిబంధనల ప్రకారం ఈ

**మిగతా 2వ పేజీలో**

# గ్రూప్-2 సంబురం

పోస్టులన్నీ జోనల్ విధానం ద్వారానే భర్తీ చేయనున్నారు. గురువారం అర్ధరాత్రి నుంచి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. సెప్టెంబరు 29వ తేదీని దరఖాస్తుకు చివరి తేదీగా నిర్ణయించినట్లు టీఎస్‌పీఎస్సీ సెక్రటరీ పార్వతీ సుబ్రమణ్యన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రూప్-2 రాత పరీక్ష నవంబరు 12,13 తేదీల్లో నిర్వహించే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. ఇంకా సెంటర్ల ఎంపిక పూర్తి కానందున కచ్చితమైన తేదీని టీఎస్‌పీఎస్సీ ప్రకటించలేదు. అయితే ప్రస్తుతం ప్రకటించిన తేదీల్లోనే పరీక్షను నిర్వహించేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు టీఎస్‌పీఎస్సీ వర్గాలు తెలిపాయి. కాగా గతంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేసుకునే అవసరం లేదు. జూలై 31, 2016 వరకు 44 ఏళ్లలోపు ఉన్న జనరల్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని పేర్కొన్నారు. గత నోటిఫికేషన్‌లో పేర్కొన్న వయో పరిమితి (జూలై 31, 2015) ప్రకారం దరఖాస్తు చేసుకొని, ప్రస్తుతం 44 ఏళ్లు నిండిన అభ్యర్థులు.. కొత్త పోస్టుల దరఖాస్తుకు అర్హులు కాదు.

## గ్రూప్-2 పోస్టుల వివరాలు

| పోస్టు పేరు | పోస్టుల సంఖ్య |
|---|---|
| మున్సిపల్ కమిషనర్ గ్రేడ్-3(మున్సిపల్‌శాఖ) | 19 |
| ఏసీటీవో( కమర్షియల్ టాక్స్ శాఖ) | 156 |
| సబ్ రిజిస్ట్రార్ గ్రేడ్2( రిజిస్ట్రేషన్స్ శాఖ) | 23 |
| ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్(పీఆర్ అండ్ ఆర్‌డబ్ల్యూఎస్) | 67 |
| ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్స్ (అబ్కారీ శాఖ) | 284 |
| డిప్యూటీ తహసిల్దార్ (లాండ్ అడ్మినిస్ట్రేషన్) | 259 |
| అసిస్టెంట్ రిజిస్ట్రార్( సహకార శాఖ) | 62 |
| ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రేడ్-1( దేవాదాయ శాఖ) | 11 |
| అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్( కార్మిక శాఖ) | 3 |
| అసిస్టెంట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్) | 20 |
| ఏఎస్‌వో ( జీఏడీ- సెక్రటేరియట్) | 90 |
| ఏఎస్‌వో( ఆర్థిక శాఖ- సెక్రటేరియట్) | 28 |
| ఏఎస్‌వో( న్యాయశాఖ- సచివాలయం) | 10 |
| మొత్తం | 1,032 |